# 8. హైడ్రోజన్ - దాని సమ్మేళనాలు

## 2 మార్కులు

**1. హైడ్రోజన్ ఐసోటోపులను తెలిపి, వాటిలో న్యూట్రాన్‌ల సంఖ్యను చెప్పండి.**

జ. హైడ్రోజన్‌కు 3 ఐసోటోపులు ఉన్నాయి. అవి వరుసగా ప్రోటియమ్ $\left({}^{1}H_{1}\right)$ డ్యుటీరియమ్ $\left({}^{2}D_{1}\right)$, ట్రైటియమ్ $\left({}^{3}T_{1}\right)$.

**2. "సిన్‌గ్యాస్" పదాన్ని వివరించండి.**

జ. $CO, H_2$ ల మిశ్రమాన్ని వాటర్ గ్యాస్ లేదా సిన్‌గ్యాస్ అని అంటారు. దీనిని మిథనోల్ మరియు ఇతర హైడ్రోకార్బన్‌లను సంశ్లేషణం చేయటానికి డై హైడ్రోజన్‌ను వాడతారు.

**3. భారం జలం అనగా ఏమి ? దాని ఫార్ములా రాయండి.**

జ. డ్యుటీరియం ఆక్సైడ్‌ను భార జలం అంటారు. దాని ఫార్ములా $D_2O$.

**4. జియొలైట్ అనగా ఏమి ? దాని ఫార్ములా రాయండి.**

జ. సోడియం అల్యూమినియం సిలికేట్‌ను జియొలైట్ (లేదా) పెర్‌ముటెట్ అంటారు. దాని ఫార్ములా $Na\ Al\ SiO_4$.

**5. ఆధునిక కాలంలో $H_2O_2$ వలన కలిగే ఏవైనా మూడు ఉపయోగాలను చెప్పండి.**

జ. 1) గృహ పారిశ్రామిక వ్యర్థ పదార్థాల కాలుష్య నివారణ అభిచర్యలో వాడతారు.

2) సయనైడ్‌ల ఆక్సీకరణలో వాడతారు.

3) మురుగు కాల్వల వ్యర్థాలకు ఏరోబిక్ స్థితులను పునర్వవస్థీకరించడానికి దీనిని వాడతారు.

**6. కఠిన జలం, మృదుజలం అనగా ఏమి ? దానికి కారణాలు చెప్పండి.**

జ. **కఠిన జలం :** సబ్బుతో త్వరగా నురుగును అవ్వని జలాన్ని కఠిన జలం అంటారు. నీటిలో కాల్షియం, మెగ్నీషియం లవణాలు కరిగి ఉండటం వల్ల కఠినత్వం వస్తుంది.

**మృదుజలం :** సబ్బుతో నురుగును త్వరగా ఏర్పరిచే నీటిని మొదుజలం అంటారు.

**7. కాల్గన్ అంటే ఏమిటి ? దాని ఫార్ములా చెప్పండి.**

జ. సోడియం హెక్సామెటా ఫాస్ఫేట్‌ను కాల్గన్ అంటారు. దీని ఫార్ములా $Na_6P_6O_{18}$.

## 4 మార్కులు

**1. కఠినజలం అనగా నేమి? కాల్గన్ పద్ధతిలో నీటి కఠినత్వాన్ని ఎలా తొలగిస్తారు ?**

జ. కఠిన జలం : సబుబతో త్వరగా నురుగును ఇవ్వని నీటిని కఠిన జలం అంటారు.

- నీటిలో $Ca$ మరియు $Mg$ లవణాల వలన కఠినత్వం వస్తుందియ
- $Ca$ , $Mg$ బై కార్బోనేట్‌ల వల్ల అశాశ్వత కాఠిన్యత వస్తుంది.
- $Ca$ , $Mg$ క్లోరైడ్‌లు, సలేఫట్‌ల వల్ల శాశ్వత కాఠిన్యత వస్తుంది.

**మృదుజలం :** సబ్బుతో త్వరగా నురుగును ఏర్పరచే నీటిని మృదుజలం అంటారు.

www.sakshieducation.com

**i) అయాన్ – వినిమయ పద్ధతి :** ఈ పద్ధతిని జియొలైట్ లేదా పెర్‌ముటిట్ ప్రక్రియ అని కూడా అంటారు. ఆర్ధ్ర సోడియమ్ అల్యూమినియమ్ సిలికేట్ $(NaAlSiO_4)$ ను జియొలైట్ లేదా పెర్‌ముటిట్ అంటారు. దీనిని కఠిన జలానికి కలిపినపుడు వినిమయ చర్యలు జరుగుతాయి.

$$2\,NaAlSiO_4\,(ఘ) + Ca^{+2}(జల) \longrightarrow Ca\,(AlSiO_4)_{2(ఘ)} + 2Na^+_{(జల)}$$

జియొలైట్‌లో ఉన్న సోడియమ్ అంతా ఖర్చు అయిపోయినపుడు అది వ్యయమైపోయింది అని అంటారు. దాన్ని సజల ద్రావణంలో అభిచర్యని జరిపి పునరుత్పత్తి చేస్తారు.

$$Ca(AlSiO_4)_{2(ఘ)} + 2\,NaCl_{(జల)} \longrightarrow 2\,NaAlSiO_{4(ఘ)} + CaCl_{2(జల)}$$

**ii) కాల్గన్ పద్ధతి : సోడియమ్ :** సోడియం హెక్సా మెటాఫాస్ఫేట్ ని వ్యాపార సరళిలో కాల్గన్ అంటారు. దీనిని కఠిన జలానికి కలిపినపుడు కింది చర్యలు జరుగుతాయి.

$$Na_6P_6O_{18} \longrightarrow 2Na^+ + Na_4P_6O^2{}_{18}$$

$$M^2 + Na_4P_6O^{-2}{}_{18} \longrightarrow [Na_2MP_6O_{18}]^{2-} + 2Na^+$$

$$[M = Mg, Ca]$$

సంశ్లిష్ట $Mg^{+2}, Ca^{+2}$ అయాన్‌లు ద్రావణంలో ఉంటాయి, ఇవి సబ్బుతో చర్య నొందవు. కావున ఈ నీరు సబ్బుతో నురగను ఇస్తుంది.

**2. నీటి యొక్క తాత్కాలిక శాశ్వత కాఠిన్యాలను నిర్వచించుము. క్లార్క్ విధానంలో తాత్కాలిక కఠినత్వాన్ని తొలగించువిధానమును వివరించండి.**

జ. **కఠిన జలం :** సబ్బుతో త్వరగా నురుగును ఇవ్వని నీటిని కఠిన జలం అంటారు.

– నీటిలో Ca మరియు Mg లవణాల వలన కఠినత్వం వస్తుంది.

– Ca, Mg బై కార్బోనేట్‌ల వల్ల అశాశ్వత కఠిన్యత వస్తుంది.

– Ca, Mg క్లోరైడ్‌లు, సల్ఫేట్‌ల వల్ల శాశ్వత కఠిన్యత వస్తుంది.

**కాల్గన్ పద్ధతి :** సోడియం హెక్సా మెటాఫాస్ఫేట్ $(Na_6\,P_6\,O_{18})$ ని వ్యాపార సరళిలో కాల్గన్ అంటారు. దీనిని కఠిన జలానికి కలిపినప్పుడు కింది చర్యలు జరుగుతాయి.

$$Na_6\,P_6\,O_{18} \longrightarrow 2Na^+ + Na_4P_6O_{18}{}^{2-}$$

$$M^{2+} + Na_4P_6O_{18}{}^{-2} \longrightarrow [Na_2MP_6O_{18}]^{2-} + 2Na^+$$

$$[M = Mg, Ca]$$

సంశ్లిష్ట $Mg^{+2}, Ca^{+2}$ అయాన్లు ద్రావణంలో ఉంటాయి. ఇవి సబ్బుతో చర్య నొందవు. కావున ఈ నీటి సబ్బుతో నురుగును ఇస్తుంది.

**3. జియొలైట్‌ల యొక్క ఏవైనా రెండు ఉపయోగాలు రాయండి.**

జ. అల్యూమినియం సిలికేటులను జియొలైట్లు అంటారు. త్రిమితీయంగా అల్లిక గల సిలికాన్ డై ఆక్సైడ్‌లో కొన్ని సిలికాన్ పరమాణువులను అల్యూమినియం పరమాణువుల స్థానభ్రంశం చేస్తే ల్యూమినియం సిలికేట్లు ఏర్పడతాయి. దీనికి రుణావేశం ఉంటుంది. $Na^+, K^+$ లేదా $Ca^{++}$ కేటయాన్లు రుణావేశాన్ని తుల్యం చేస్తాయి. ఉదా : ఫెల్డ్‌స్పార్ జియొలైటులు. పెట్రో కెమికల్ పరిశ్రమల్లో హైడ్రోకార్బన్‌లను భంజనం



www.sakshieducation.com

చేయడానికి, వాటి సాదృశీకరణ చర్యలకు జియొలైట్‌లను ఉత్ప్రేరకాలుగా విస్తృతంగా వాడతారు. ఉదా : ఆల్కహాల్‌లను వేరుగా గాసోలీన్‌గా మార్చడానికి ఉపయోగిస్తారు. కఠినజలం కఠినత్వాన్ని తగ్గించడానికి ఆర్ద్ర జియొలైట్‌లను అయాన్ వినిమయాలుగా ఉపయోగిస్తారు.

**4. $H_2O_3$యొక్క రెండు ఆక్సీకరణ మరియు క్షయకరణ ధర్మాలు వ్రాయండి.**

జ. ఆమ్ల, క్షార యానకాలు రెండింటిలోను హైడ్రోజన్ పెరాక్సైడ్ ఆక్సీకరణిగాను, క్షయకరణిగాను పనిచేస్తుంది.

$(i)$ **ఆమ్ల యానకంలో ఆక్సీకరణ చర్య :**

$$2Fe^{+2} + 2H^{+} + H_2O \longrightarrow 2Fe^{+3} + 2H_2O$$

$$Pbs + 4H_2O_2 \longrightarrow PbSO_4 + 4H_2O$$

$(ii)$ **ఆమ్ల యానంలో క్షయకరణ చర్య :**

$$2MnO_4 + 6H^{+} + 5H_2O_2 \longrightarrow 2Mn^{+2} + 8H_2O + 5O_2$$

$$HOCl + H_2O_2 \longrightarrow H_3O^{+} + Cl^{-} + O_2$$

$(iii)$ **క్షార యానకంలో ఆక్సీకరణ చర్య :**

$$2Fe^{+2} + H_2O_2 \longrightarrow 2Fe^{+3} + 2OH^{-}$$

$$Mn^{+2} + H_2O_2 \longrightarrow Mn^{+4} + 2OH^{-}$$

$(iv)$ **క్షార యానంకంలో క్షయకరణ చర్య :**

$$I_2 + H_2O_2 + 2OH^{-} \longrightarrow 2I^{-} + 2H_2O + O_2$$

$$2Mn^{+2} + H_2O_2 \longrightarrow 2MnO_2 + 3O_2 2H_2O + 2OH^{-}$$

**5. హైడ్రోజన్ బంధం అంటే ఏమిటి ? విభిన్న హైడ్రోజన్ బంధాలను ఒక్కొక్క ఉదాహరణతో వివరించండి**

**లేదా**

**హైడ్రోజన్ పెరాక్సైడ్ రెండు ఆక్సీకరణ రెండు క్షయకరణ ధర్మాలను రాయండి.**

జ. నైట్రోజన్, ఫ్లోరిన్, ఆక్సిజన్ మూలకాలు అత్యధిక ఋణ విద్యుదాత్మకత గలవి. ఈ పరమాణువులు హైడ్రోజన్‌తో సమయోజనీయ బంధం ఏర్పచినపుడు బంధ ఎలక్ట్రాన్ జంట ఈ పరమాణువుల వైపు ఎక్కువగా జరిగి ఉంటుంది. అందువల్ల ఈ పరమాణువుల మీద పాక్షిక ఋణావేశం హైడ్రోజన్ పరమాణువు మీద పాక్షిక ధనావేశం ఉత్పన్నమవుతుందియ ఈ ధృవ అణువు ప్రక్కన అదే పదార్థపు వేరొక అణువు అంటే ఒక అణువులోని పాక్షిక ధనావేశం ఉత్పన్నమవుతుంది. ఈ ధృవ అణువు ప్రక్కన అదే పదార్థపు వేరొక అణువు ఉంటే ఒక అణువులోని పాక్షిక ధన విద్యుదావేశంగల $H$ పరమాణువు ప్రక్క అణువులోని పాక్షిక ఋణ విద్యుదావేశం ఉన్న పరమాణువుతో బలహీనమైన స్థిరవిద్యుత్ బంధం ఏర్పరుస్తుంది. దీనినే హైడ్రోజన్ బంధం అంటారు.

ఉదా :

నిర్వచనం : $H^{\delta+} - F^{\delta-} .........H^{\delta+} - F^{\delta-} ..........H^{\delta+} - F^{\delta-}$

హైడ్రోజన్ పరమాణువు అత్యధిక ఋణ విద్యుదాత్మకత గల మూలకం లేదా మూలకాల రెండు పరమాణువుల మధ్య ఉన్నప్పుడు అధి ఒక పరమాణువులతో ధ్రువ బంధాన్ని రెండో పరమాణువుతో ఒక బలహీనమైన స్థిరవిద్యుత్ బంధాన్ని ఏర్పరుస్తుంది. ఈ స్థిర విద్యుత్ బంధమే హైడ్రోజన్ బంధం.

హైడ్రోజన్ బంధాలు రెండు రకాలు. అవి :

$(i)$ అంతరణుక హైడ్రోజన్ బంధాలు

$(ii)$ అణు అంతర హైడ్రోజన్ బంధాలు.

$(i)$ ఒకే పదార్ధ అణువుల మధ్య లేక వేరు వేరు పదార్థాల అణువుల మధ్య ఏర్పడే హైడ్రోజన్ బంధాన్ని అంతరణుక హైడ్రోజన్ బంధం అంటారు.



$(ii)$ ఒకే అణువులోని రెండు సమూహాల్లోని రెండు అత్యధిక ఋణ విద్యుదాత్మకత గల ఒకే మూలకపు లేదా వేర్వేరు మూలకాల పరమాణువుల మధ్య హైడ్రోజన్ వారధిగా ఉండే బంధం. అణు అంతర హైడ్రోజన్ బందాలు.

ఉదా : ఆర్థోనైట్రోఫినాల్




**6. నీటికఠినత్వాన్ని అయాన్-వినిమయ పద్ధతి ద్వారా ఎలా తొలగిస్తారో వ్రాయండి.**

జ. కఠినజలం : సబ్బుతో త్వరగా నురుగును ఇవ్వని నీటిని కఠినజలం అంటారు.

నీటిలో $Ca$ మరియు $Mg$ లవణాల వలన కఠినత్వం వస్తుంది.

$Ca, Mg$ బై కార్బోనేట్‌ల వల్ల అశాశ్వత కాఠినత్వం వస్తుంది.

$Ca, Mg$ క్లోరైడ్‌లు, సల్ఫేట్‌ల వల్ల శాశ్వత కాఠిన్యత వస్తుంది.

**అయాన్ - వినిమయ పద్ధతి** : ఈ పద్ధతిని జియొలైట్ లేదా పెర్‌ముటిట్ ప్రక్రియ అని కూడా అంటారు. ఆర్ద్ర సోడియమ్ అల్యూమినియమ్ సిలికేట్ $(Na\,A/SiO_4)$ను జియొలైట్ లేదా పెర్‌ముటిట్ అంటారు. దీనిని కఠిన జలానికి కలిపినపుడు వినిమయ చర్యలు జరుగుతాయి.

$$2\,NaAl\,SiO_4\,(\text{ఘ}) + Ca^{+2}(\text{జల}) \rightarrow Ca\,(AlSiO_4)_{2(\text{ఘ})} + 2Na^{+}_{(\text{జల})}$$

జియొలైట్‌లో ఉన్న సోడియమ్ అంతా ఖర్చు అయిపోయినపుడు అది వ్యయమైపోయింది అని అంటారు. దాన్ని సజల ద్రావణంతో అభిచర్యని జరిపి పునరుత్పత్తి చేస్తారు.

$$Ca(AlSiO_4)_{2(\text{ఘ})} + 2\,NaCl_{(\text{జల})} \rightarrow 2\,NaAlSiO_{4(\text{ఘ})} + CaCl_{2(\text{జల})}$$

www.sakshieducation.com

**7. నీటి తత్కాలిక మరియు శాశ్వత కఠినత్వం అనగానేమి ? ఈ కాఠిన్యాలను కారణమైన అయాన్‌లను తెలుపండి.**

జ. నీటిలో కాల్షియం మరియు మెగ్నీషియంల బైకార్బొనేట్‌లు కరిగి ఉండటం వల్ల ఏర్పడే కఠినత్వానిన తాత్కాలిక కఠినత్వం అంటారు.

నీటిలో కాల్షియం మరియు మెగ్నీషియంల క్లోరైడ్ మరియు సల్ఫేట్ లవణాలు కరిగి ఉండటం వల్ల ఏర్పడే కఠినత్వాన్ని శాశ్వత కఠినత్వం అంటారు.

**8. కఠిన జలం అంటే ఏమిటి ? నీటి శాశ్వత కఠినత్వాన్ని తొలగించడానికి వాడే కాల్గన్ పద్ధతి రాయండి.**

జ. కఠినజలం : సుబ్బ ద్రావణంతో వెంటనే స్థిరమైన నురుగు ఇవ్వని నీటిని కఠిన జలం అంటారు.

కాల్గన్ పద్ధతి : సోడియమ్ హెక్సా మెటాఫాస్ఫేట్ $(Na_6P_6O_{18})$ ని వ్యాపార సరళిలో కాల్గన్ అంటారు దీనిని కఠిన జలానికి కలిసినపుడు కింది చర్యలు జరుగుతాయి.

$$Na_6P_6O_{18} \longrightarrow 2Na^+ + Na_4P_6O_{18}^{2-}$$

$$M^{2+} + Na_4P_6O_{18}^{-2} \longrightarrow [Na_2MP_6O_{18}]^{2-} + 2Na^+$$

$$[M = Mg, Ca]$$

సంశ్లిష్ట $Mg^{+2}, Ca^{+2}$ అయాన్‌లు ద్రవాణంలో ఉంటాయి. అవి సబ్బుతో చర్య నొందవు. కావున ఈ నీరు సబ్బుతో నురుగును ఇస్తుంది.

**12. ఇంధనంగా హైడ్రోజన్ ఉపయోగాన్ని గురించి కొన్ని వాక్యాలు రాయండి.**

జ. 1. లోహ సంగ్రహణ పద్ధతులలో భారలోహాల ఆక్సైడ్‌లను లోహాలుగా క్షయకరణం చేయడానికి

2. వెల్డింగ్ చేయడానికి, కటింగ్ చేయడానికి

3. అంతరిక్ష పరిశోధనలలో రాకెట్ ఇంధనంగా

4. విద్యుత్ శక్తి ఉత్పాదనకు ఇంధన ఘటాలలో ఉపయోగిస్తారు.

=o0o=